అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

పెద్దపల్లి, డిసెంబర్20: పట్టణాల్లో చేపట్టిన అభివృ ద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో వచ్చే మార్చి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీ హర్ష సూచించారు. మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీల పని తీరుపై శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశమై మా ట్లాడారు. పట్టణాల్లో పారిశుధ్య చర్యలు పడక్బందీగా నిర్వహించాలన్నారు. అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న విద్యుత్ పోల్స్‌ను విద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ తొలగించాలన్నారు. సిబ్బందికి జీతాల చెల్లించాలని ఆదేశించారు. సుల్తానాబాద్‌లోని డివైడర్ లో మొక్కల పెంపకానికి చర్య లు తీసుకోవాలని, డంప్ యార్డ్ ఏర్పాటుకు అనుకూలమైన స్థలాన్ని ఎంపిక చేయాలన్నారు.సమావేశంలో సుల్తానాబాద్ ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పఠనం ,గణితం సామర్థ్యాలు పెంచాలి

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు కల్పించాలని, వారిలో పఠనం, గణితం సామర్థ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో కాల్విత్ ఓదెల, శ్రీరాంపూర్ మండలాల ఉపాధ్యాయులతో కలెక్టర్ పాల్గొన్నారు. 80 శాతం పిల్లలో పఠన, గణిత సామర్థ్యాలు పెంచినట్లయితే జిల్లా స్థాయిలో పాఠశాల ఉపాధ్యాయులకు ప్రోత్సాహక సర్టిఫికెట్ ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో డీఈవో డీ మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయ కర్త పీఎం షేక్ ఉన్నారు.

ప్లాంటేషన్ పూర్తి చేయాలి

జిల్లాలో వెయ్యి ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ వచ్చే ఫిబ్రవరి చివరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఆయిల్ ఫామ్ మొక్కల గ్రౌండింగ్ పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశమై మాటాడారు. ఇప్పటి వరకు 436 ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ చేశారని, జనవరి చివరి నాటికి 850 ఎకరాలకు, ఫిబ్రవరి చివరి వరకు 1000 ఎకరాలకు పెంచాలని సూచించారు. సమావేశంలో డీఏవో దోమ ఆదిరెడ్డి, డీహెచ్ఎస్‌వో జగన్మోహన్ రెడ్డి, ఆదిరెడ్డి, తిరుమల ఆయిల్ పామ్ కంపెనీ సీఈవో కేశు కల్యాణ్ కర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పని తీరు మెరుగు పర్చాలి

జిల్లాలోని మహిళా సంఘాల పని తీరు మెరుగుపరిచేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. 2024 -25 ఆర్థిక సంవత్సరానికి 9102 మహిళా సంఘాలకు సుమారు రూ. 478 కోట్ల రుణాల మంజూరు చేయ డం లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 3898 సంఘాలకు రూ.322 .68 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. లక్ష్యం మేరకు పెండింగ్ బ్యాంకు లింకేజీ రుణాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయలన్నారు. డీఆర్‌డీవో రవీందర్, అడిషనల్ డీఆర్‌డీవో రవికుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేరసమీక్ష

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 20: రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్ పరిధి పోలీసు ఉన్నతాధికారులతో పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ వార్షిక నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆన్‌లైన్ జూమ్ మీటింగ్ ద్వారా చేపట్టిన సమావేశంలో నేరాల నియంత్రణకు మెరుగైన ప్రోయాక్టివ్ పోలీసింగ్ నిర్వహించాలని సీపీ పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో అలసత్వంకు అవకాశం ఇవ్వద్దని, కన్విక్షన్ రేట్ పెంచాలని, నేరస్తులకు న్యాయస్థానం ద్వార శిక్ష పడే విధంగా పోలీసు అధికారులు బాధ్యతగా కృషి చేయాలని పెండింగ్ కేసుల పురోగతికి సంబంధించి త్వరితగతిన పరిష్కారించాలని సీపీ ఆదేశించారు. జూమ్ మీటింగ్‌లో పెద్దపల్లి డీసీపీ చేతన, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచి ఏసీపీ రాఘవేంద్రరావు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఎర్‌ఏసీపీలు ప్రతాప్, సుందర్, ఇంటిలిజెన్స్ ఎవో శ్రీనివాస్, సీసీఆర్బి సీఐలు చంద్రశేఖర్‌గౌడ్, కృష్ణ, శ్రీనివాస్, శ్రీధర్, టాస్క్‌ఫోర్స్ సీఐ రాజ్‌కుమార్ ఐటీ అండ్ కమ్యూనికేషన్ సీఐ రాంప్రసాద్, ఆర్‌ఐలు వామన మూర్తి, శ్రీనివాస్, సంపత్, మల్లేశం, సూపరింటెండెంట్ మనోజ్‌కుమార్, సీసీ హరీశ్, తదితరులు ఉన్నారు.

ప్రయాణికుల సలహాలు, సూచనలు పాటిస్తాం

మంథని, డిసెంబర్ 20: డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో ద్వారా ప్రయాణికుల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు పాటిస్తామని డీఎం శ్రావణ్‌కుమార్ తెలిపారు. స్థానిక డిపో శుక్రవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించగా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. దాదాపు 15 మంది ప్రయాణికులు ఫోన్ ద్వారా తమ సలహాలు, సూచనలు అందించారు. ఒక ప్రయాణికుడు మంథని-జమ్మికుంట నైట్ అవుట్ సర్వీసు పునరుద్ధరించాలని కోరారు. మరో ప్రయాణికుడు మంథని-పలిమెల సర్వీసు ఆపరేటివ్ చేయమని కోరగా, మహాదేవపూర్ నుండి ఇద్దరు ప్రయాణికులు కాళేశ్వరం-వేములవాడ సర్వీసు ఆపరేట్ చేస్తే ప్రయాణికులు పెరిగే అవకాశం ఉందని సూచించారు. ఒక ప్రయాణికుడు పెద్దపలిల్ల-మంథనికి భాగ్యనగర్ ట్రైన్ లింకు ఉండేలా ఏదైనా ఒక సర్వీస్ చూడగలరని కోరారు. ఈ విషయాలన్నింటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామిన డీఎం తెలిపారు.

విద్యార్థులకు ఆంగ్లం పోటీలు

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 20: ఆంగ్లం లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా వ్యవస్థాపకుడు గడ్డం జగదీశ్వర్ గోదావరిఖని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కు శుక్రవారం ఆంగ్లం ఒలింపియాడ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. 8,9 తరగతి చెందిన విద్యార్థులకు ఆంగ్లం నైపుణ్యత సామర్థ్యాలను పెంపొందించుటకు చెపట్టిన ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఇక్కడ హెచ్ఎం ఎం భూమయ్య, టీచర్ సుభద్ర, తదితరులు ఉన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

పెద్దపల్లి, డిసెంబర్20: రంగంపల్లి 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడీఈ ఎం సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT KARIMNAGAR.
ABR No. M/KA 182 OF 2024

Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Karimnagar Branch. ....Disputant.

AND

S. Raghupathi & Others .... Opponents.

NOTICE

To,
Opponent No.2. Puram Nagaraju, S/o. Mallaiah, H.No. 3-1, Ambedkar Nagar, Gattepalli, Mdl: Sulthanabad, Dist: Peddapalli.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted **24 JAN 2025** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును.
No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

సుల్తానాబాద్ సొసైటీ సేవలు అద్భుతం

సుల్తానాబాద్, డిసెంబర్ 20 : పనిచేసే సొసైటీలకు నాబార్డు అండగా ఉంటుందని సీజీఎం ఉదయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ సొసైటీని నాబార్డ్ సీజీఎం ఉదయ్‌బాస్కర్ తన బృందంతో కలిసి సందర్శించారు. సుల్తానాబాద్ సొసైటీ పనితీరు, చేస్తున్న అభివృద్ధి పనులు, వ్యాపారాల గురించి కేడీసీసీ అధికారులు వివరించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్, కేడీసీసీబీ పాలక వర్గ సభ్యుడు శ్రీగిరి శ్రీనివాస్, నాబార్డు ఎంజీఎం జయప్రకాశ్, డీడీఎం దీలిప్‌కుమార్, కేడీసీసీబీ సీఈవో ఎన్.సత్యనారాయణ, జనరల్ మేనేజర్ రియాజ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎన్. వెంకటేశ్వర్లు, రిసోర్స్‌పర్సన్ సత్యనారాయణ, సూపర్‌వైజర్ సాగర్‌రెడ్డి, కార్యదర్శి బురుగు సంతోష్‌కుమార్, డైరెక్టర్లు తదితరులున్నారు.

హామీ ఇచ్చే దాకా దీక్షలు ఆగవు

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 20: రాష్ట్రంలోని అర్హులైన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ, వర్గాలకు ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం దిగివచ్చి ప్రకటన చేసే వరకు ఆమరణ నిరాహార దీక్షలు కొనసాగుతాయని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ కనకం గణేశ్ మహారాజ్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహసమీపంలోని ఆటోస్టాండ్ వద్ద ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా గణేశ్ మహారాజ్ మాట్లాడుతూ ప్రజల మౌళిక అవసరాలు తీర్చాలని కోరుతూ వివిధ రూపాల్లో వినతి ప్రతాలు ఇచ్చినట్లు తెలిపారు. ఇక్కడ నాయకులు మాతంగి రేవంత్, శంకరయ్య, ముఖేశ్, రవీందర్, సతీశ్, కృష్ణ, శ్రీనివాస్, రాజు, అవినాశ్, రమాకాంత్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

జూలపల్లి, డిసెంబర్ 20 : వచ్చే నెల 27న హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై 'లక్ష డప్పులు-వెయ్యి గొంతులు' పేరుతో వచ్చే నెల 27న చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంస్థ మండలాధ్యక్షుడు సీపెల్లి అంజయ్య విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణపై తీర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఊరూరా మాదిగ ఉప కులాల నుంచి పిల్లలు, పెద్దలు, యువతీ, యువకులు, మహిళలు పెద్ద యెత్తున తరలి వెళ్లాలని కోరారు. ఇక్కడ నాయకులు మండల ఇన్‌చార్జి దాసరి కిషన్, నెరువట్ల రామస్వామి, చిల్క తిరుపతి, కల్లెపెల్లి కిషన్, మొగిలి, నెరువట్ల రమేశ్, నెరువట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల నిర్బంధం

జూలపల్లి, డిసెంబర్ 20 : అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారనే సమాచారంతో పోలీసులు శుక్రవారం ఆటో డ్రైవర్లను అరెస్ట్ చేశారు. ఆయా గ్రామాల్లో ఆటో డ్రైవర్లను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ. 12 వేల జీవన భృతి చెల్లిస్తామని హామీ ఇచ్చి మర్చిపోయిందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో జీవనోపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ మండలాధ్యక్షుడు మద్దెల నరేశ్, నాయకులు అయూబ్, వేల్పుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

ఓదెల, డిసెంబర్ 20: కొలనూర్, గోపరపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య శుక్రవారం పరిశీలించారు. ఈ సర్వేను ఈ నెల 25 వరకు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సర్వే సమగ్రంగా ఉండాలని కోరారు. గ్రామ పంచాయతీల్లో 100శాతం పన్ను వసూళ్లు పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో పరిశుభ్రత నెలకొనే విధంగా చూడాలని కోరారు. ఆయన వెంట ఎంపీవో మహ్మద్ షబ్బీర్ పాషా, కార్యదర్శులు శ్రీనివాస్, నాగరాజు ఉన్నారు.

అదనపు గదులు తర్వగా పూర్తి చేయాలి

పెద్దపల్లి టౌన్, డిసెంబర్20: పెద్దపల్లి ప్రభుత్వ దవాఖాన ప్రాంగణంలో నిర్మిస్తున్న 42 పడకల అదనపు పనులను త్వరిగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌ను కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో నిర్మాణంలో ఉన్న 42 గదుల పనులను పరివేక్షించారు. ఇక్కడ అధికారులు టీఎస్ఎంఐడీసీ ఈఈ రవీందర్, డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, తదితరులు ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ

మంథని/పాలకుర్తి, డిసెంబర్20: పాలకుర్తి ఎంపీడీవోగా శశిక ళ ఇటీవల బదిలీపై మంథనికి వెళ్లగా, మంథని ఎంపీడీవో పూర్ణ చందర్ పాలకుర్తికి నియామకం అయ్యారు. శుక్రవారంఎంపీడీఓగా పదవీబాధ్యతలు చేపట్టారు.

ఓసీపీ-1లో సంతాపం

యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 20: మణుగూరు పీకే ఓసీపీ-2లో ప్రమాదంలో ఆపరేటర్ మృతి చెందడం విచారకరమని ఐఎన్టీయూసీ నాయకులు సంతాపం ప్రకటించారు. గురువారం జరిగిన ప్రమాదంలో మూల్ చంద్ 100 టన్నుల డంపర్ పల్టీ పడి తలకు గాయాలతో మృతి చెందడంతో ఓసీపీ-1 సైటాఫీసులో శుక్రవారం ఉదయం షిఫ్టు కార్మికులకు ప్రమాద వివరాలను తెలియజేస్తూ రక్షణ ప్రథమం, రక్షణతో తీసే ఉత్పత్తి ముఖ్యమని సూచించారు.

నాగెపల్లి ఐకేపీలో తూకంలో మోసంపై విచారణ

రామగిరి, డిసెంబర్ 20:నాగెపల్లి లోని కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు తూకంలో తమను మోసం చేశారనీ ఇటీవల రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం విచారణ కమిటీ సభ్యులు డీసీవో శ్రీమాల, డీఆర్‌డీఓ రవీందర్, తూనికలు కొలతల అధికారి విశ్వేశ్వర్, డీఎం శ్రీకాంత్‌లు విచారణ చేపట్టారు. కాంటాను టాంపరింగ్ చేసి ప్రతి క్వింటాల్‌కు 3 కిలోలు అధికంగా తూకం వేసినట్లు రైతులు కమిటీ దృష్టికి తీసుకవెళ్లారు. కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యంకు సంబంధించి రికార్డులు పరిశీలన చేశారు. ఇందులో ప్రతి 50 కిలోలకు 700 గ్రాములు అదనంగా తూకం వేసినట్లు నిర్ధారణ చేశారు. దీనిపై కలెక్టర్‌కు నివేదిక అందించి తగిన చర్యలు చేపట్టి రైతులకు న్యాయం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అంబుడ్స్‌మన్ శరత్‌కుమార్, ఏపీఎం స్వరూప, సీసీ బాపు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం

కోల్‌సిటీ, డిసెంబర్ 20: నగరంలోని 11వ డివిజన్ సంజయ్‌నగర్, రైల్వే ట్రాక్ పక్కన టీయూఎఫ్ఐడీసీ నిధుల నుంచి మంజూరైన సిమెంట్ రోడ్డు పనులకు శుక్రవారం డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాశ్ భూమిపూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో బస్తీ పెద్దలు కేసారపు రాయపోశం, ఓదెలు, అడ్డూరి దుర్గయ్య, ఇనుగల రాజయ్య, సారమ్మ, ఇందారపు దుర్గమ్మ, మంతెన నగేశ్, శివాజీ, సమ్మయ్య, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

జ్యోతినగర్, డిసెంబర్ 20: ఎన్టీపీసీ టీటీఎస్‌లో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం షీటీమ్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళ భద్రత కోసం షీటీమ్ చెపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఇక్కడ రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్‌కుమార్, షీటీమ్ ఇన్‌చార్జి ఏఎస్ఐ మల్లయ్య, సభ్యులు స్నేహలత, సురేశ్, సీడీపీఓ అలేఖ్య, ఎల్‌సీ సుమతి, ఎన్జీవో టీమ్‌హెడ్ మాస్టర్ జయరాం, సూపర్‌వైజర్ సరస్వతి, ప్రకృతి, కిరణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

రూ. 18వేల జరిమానా

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 20: డ్రంక్‌అండ్‌డ్రైవ్‌లో ఇటీవల పట్టుబడిన 8మందికి శుక్రవారం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ వెంకటేశ్ దుర్వ రూ. 18వేల జరిమాన విధించినట్లు రామగుండం ట్రాఫిక్ సీఐ జీ హరిశేఖర్ తెలిపారు. ఇందులో రెండోసారి పట్టుబడిన గోసిపాతల ప్రభుదాస్‌కు ట్రాఫిక్ కమ్యూనిటీ సర్వీసింగ్ 01 రోజుల ట్రాఫిక్ రిలేషన్‌పై అవగాహన నిర్వహించారు.

వైద్య శిబిరం

ధర్మారం,డిసెంబర్20: మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో షుగర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. సుమారు 250 మందికి పైగా ఓ ప్రైవేట్ దవాఖాన ల్యాబ్ అసిస్టెంట్ సతీశ్ షుగర్ నిర్ధారణ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రవీందర్ శెట్టి మాట్లాడుతూ సమాజాన్ని షుగర్ వ్యాధి పట్టి పీడిస్తున్నందున ముందు జాగ్రత్తగా వ్యాధి నిర్ధారణ కోసం షుగర్ టెస్టులు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అబ్దుల్ ముజాహిద్, కోశాధికారి కట్ట రమేశ్, వీపీ-3 నాడెం శ్రీనివాస్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ చింతపండు నర్సింగం, సభ్యులు చంద్రయ్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ధర్మారం, డిసెంబర్20: మల్లాపూర్ సబ్ స్టేషన్ లో మరమ్మతు దృష్ట్యా శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్ కో అదనపు సహాయక ఇంజనీర్ మహమ్మద్ ఖాసీం ఒక ప్రకటన తెలిపారు. మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఆయన వివరించారు . సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం కానున్నందున వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

జిల్లా ఉపాధ్యాయులకు ఉత్తమ పురస్కారాలు

సుల్తానాబాద్ రూరల్/కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్ 20 : సాంబయ్యపల్లి పరిధిలోని మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాల ఇంగ్లీష్ టీచర్ డాక్టర్ ఒల్లాల శ్రీనివాస్‌కు కు ఉత్తమ పురస్కారం దక్కింది. పాండిచ్చేరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఏటా ప్రధానం చేసే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం-2024 ప్రధానం చేశారు. శ్రీనివాస్ ఇంగ్లీష్‌ను సులభంగా బోధిస్తూ విద్యార్థుల్లో భాషపై ఆసక్తిని పెంపొందిస్తున్నారు. ఈ సందర్భంగా మైనారిటీ గురుకుల పాఠశాల సమన్వయకర్త ఆర్ఎల్ సీ సురేశ్, మహేశ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌ను అభినందించారు.

కొనసాగుతున్న క్రీడాపోటీలు

సుల్తానాబాద్, డిసెంబర్ 20 : సీఎం కప్-2024 క్రీడా పోటీలు రెండో రోజులుగా సుల్తానాబాద్‌లో కొనసాగుతున్నాయి. బాలుర విభాగంలో జిల్లా స్థాయి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భం జిల్లాలోని పలు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు హాజరయ్యారు. శనివారం బాలబాలికలకు అథ్లెటిక్స్ విభాగంలో పోటీలుంటాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో డీవైఎస్ఓ సురేశ్, సీనియర్ క్రీడాకారులు ముస్త్యాల రవీందర్, గాజుల రాజమల్లు, గెల్లు మధుకర్, దాసరి రమేష్, కుమార్ కిశోర్, బొల్లి సత్యం, ఇక్బాల్, శివ, కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు జిల్లా జట్టు

కోల్‌సిటీ, డిసెంబర్ 20: ఈనెల 27 నుంచి జనవరి 1వ తేదీ వరకు హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరగబోయే రాష్ట్ర స్థాయి సీఎం కప్ వెయిట్, పవర్ లిఫ్టింగ్ పోటీలకు జిల్లా జట్టు ఖరారైంది. ఈమేర కు జిల్లా వెయిట్, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపిక పోటీలు నిర్వహించగా 40 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ చూపిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గాండ్ల రాజు, శారద, పవర్ లిఫ్టింగ్ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. కాగా, బాలుర విభాగంలో జిల్లా తరఫున జీ.నవీన్, బ్రహ్మ సుదీర్, సాత్విక్, విష్ణు, తరుణ్‌కుమార్, వరుణ్ సందేశ్, ప్రతీక్, అహ్మద్, యశ్వంత్, బాలికల విభాగంలో లక్ష్మీ బింధు, అముక్త మల్యాదా, సీహెచ్ చరణ్య, శశిరేఖ, అశ్రత, తబుస్సుమ్, పౌర్ణమి, తేజశ్రీ ఎంపికైనట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయికి కొలనూర్ విద్యార్థుల ఎంపిక

ఓదెల, డిసెంబర్ 20: కొలనూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ఇద్దరు సీఎం కప్ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పీఈటీ పూరెల్ల సదానందం తెలిపారు. సుల్తానాబాద్‌లో గత రెండు రోజులుగా సీఎం కప్ జిల్లాస్థాయి క్రీడా పోటీలు జరుగుతున్నాయి. ఇందులో కొలనూర్ విద్యార్థిని రెండ్ల శ్రావశ్రీ షాట్ పుట్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికవడం జరిగింది. అలాగే కే అశ్విని డిస్కస్ త్రోలో రెండవ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి సెలక్షన్ అయినట్లు తెలిపారు. విద్యార్థినిలు ఇద్దరిని అధికారులు, నాయకులు అభినందించారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

సుల్తానాబాద్, డిసెంబర్ 20 : జాతీయస్థాయి యూనివర్శిటీ పోటీలకు సుల్తానాబాద్‌లోని ఖేలో ఇండియా సెంటర్ క్రీడాకారిణి జీ వైష్ణవి ఎంపికైనట్లు అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారుడు, కోచ్ గెల్లు మధూకర్ యాదవ్ తెలిపారు. సుల్తానాబాద్ ఖేలో ఇండియా కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న వైష్ణవి శాతవాహన యూనివర్శిటీ పోటీల్లో ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఈ నెల 26 నుంచి 30 వరకు కేరళలో తిరుచునాపల్లిలో జరుగనున్న పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైష్ణవిని స్థానికి సీఐ సుబ్బారెడ్డి, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, డివైఎస్ఓ సురేష్, సీనియర్ క్రీడాకారులు గాజుల రాజమల్లు, పారుపెల్లి గుణపతి, బి.రవీందర్, కుమార్ కిషోర్, ప్రసాద్, మహేందర్, సంపత్‌కుమార్, ప్రణయ్ అభినందించారు.

ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

పెద్దపల్లి టౌన్, డిసెంబర్20: కాంట్రాక్టు పద్ధతిలో 22 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంలు, రెండో ఏఎన్ఎంలకు ఎలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎంలు స్కైలాబ్ రాణి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బైఠాయించి రెండు రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. 22 ఏళ్లుగా ప్రభుత్వ వైద్యశాలల్లో ఏఎన్ఎంలు, రెండో ఏఎన్ఎంలుగా పనిచేస్తున్న వారికి ఆన్‌లైన్ పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇక్కడ రమాదేవి, శైలజ, అరుంధతి, దీప, సంతోశ, సునీత తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 20: పెద్దపల్లి పంచాయతీకి వరుసగా మూడు సార్లు సర్పంచ్‌గా సేవలందించిన దేవనంది ధర్మయ్య విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నారు. విగ్రహం ఏర్పాటుకు ఇప్పటికే కేటాయించిన స్థలం రోడ్డు నిర్మాణంలో పోతున్నదని పేర్కొన్నారు. ధర్మయ్య విగ్రహం ఏర్పాటును ఇష్టంలేని వ్యక్తులు కొంత మంది స్వార్థపూరితంగా స్థలం లేకుండా చేయడం మానుకోవాలన్నారు. కేటాయించిన చోట విగ్రహం ఏర్పాటుకు కృషి చేయాలని కుటుంబ సభ్యులు, ధర్మయ్య అభిమానులు కోరుతున్నారు.

సింగరేణి ఆవిర్భావ వేడుకల ఏర్పాట్ల పరిశీలన

రామగిరి, డిసెంబర్ 20: ఈనెల 23న జరగనున్న సింగరేణి ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు శుక్రవారం పరిశీలించారు. రాణీ రుద్రమదేవి స్టేడియంలో ఏర్పాటు చేసిన వేదిక, స్టాల్స్, పార్కింగ్ లైటింగ్ తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. 23న సాయంత్రం 6 గం.ల నంపచి ఈ వేడుకలు ప్రారంభం అవుతాయనీ, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు స్థానికులు అధిక సంఖ్యలో హాజరై వీక్షించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయన వెంట ఎస్ఓటు జీఎం రఘుపతి, సివిల్ డీజీఎం రాజేంద్రకుమార్, పీఓ సుదర్శనం, ఎస్ఓ షబీరుద్దీన్, ఎస్ఈ సతీశ్ చంద్ర, అధికారులు ఉన్నారు.

కేటీఆర్‌పై కేసు నమోదు హేయమైన చర్య

ఓదెల, డిసెంబర్ 20: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కక్ష సాధింపులకు పాల్పడుతున్నదని బీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్ ఆరోపించారు. ప్రజల్లో కాంగ్రెస్ పై అపనమ్మకం ఏర్పడి వ్యతిరేకత వస్తుండగా, కేటీఆర్‌కు ఆదరణ లభించడాన్ని జీర్ణించుకోలేకనే తప్పుడు కేసులతో ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తున్నారని, తగిన సమయంలో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదన్నారు. బీఆర్ఎస్ నాయకులపై పెట్టిన తప్పుడు కేసులను విరమించుకొని ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి

పెద్దపల్లి, డిసెంబర్ 20: పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ అన్నారు. శుక్రవారం స్థానిక చాకలి ఐలమ్మ విగ్రహం నుంచి దేవిడి వరకు రోడ్డు వెడల్పు పనుల కొలతలను పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పాగాల సోని శ్రీకాంత్, మున్సిపల్ ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 20: డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కమాన్ వద్ద సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ ఫొటోతో నిరసన వ్యక్తం చేశారు. నాయకులు మోదుంపల్లి శ్రావన్, సీపెల్లి రవీందర్, గడ్డం జ్యోతి, వెంకటస్వామి, జిల్లేల ప్రశాంత్, కుక్క అన్వేష్, నితిన్, రాజు పాల్గొన్నారు.

అమిత్ షా క్షమాపణ చెప్పాలి

జూలపల్లి, డిసెంబర్ 20 : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డిమాండ్ చేసింది. మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌లో శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. అమిత్ షాపై దేశద్రోహం కేసు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో సంస్థ మండలాధ్యక్షుడు మామిడిపెల్లి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి మానుమండ్ల శ్రీనివాస్, నాయకులు మామిడిపెల్లి కాంతయ్య, గౌస్‌పాషా, నెరువట్ల ఆనంద్, సీపెల్లి అంజయ్య, సంకెండ్ల లక్ష్మణ్, నెరువట్ల మహేందర్, ఇరుగురాల తిరుపతి, ముమ్మాడి రవి పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

జూలపల్లి, డిసెంబర్ 20 : జూలపల్లిలోని పాత బస్టాండ్ ప్రాంతంలో బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు కొప్పుల మహేశ్, నాయకులు బొజ్జ సంపత్, సంగెం వేణుగోపాల్, సంకెండ్ల నర్సయ్య, గంగరెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు సైడ్ మిర్రర్ ఏర్పాటు

రామగిరి డిసెంబర్ 20 : ఆర్జీ -3 డివిజన్‌లోని సెంటినరీకాలనీలో నివసిస్తున్న అధికారుల బంగ్లాల వద్ద ప్రమాదాల నివారణకు ఇటీవల సైడ్ మిర్రర్ ఏర్పాటు చేశారు. మంథని -పెద్దపల్లి ప్రధాన రహదారికి అనుకోని ఉండి నిత్యం వందల సంఖ్యలో వాహనాలతో రద్దీగా ఉంటూ ఈ రోడ్డులో ప్రమాదాలు జరుగుతుండాన్ని గమనించిన సింగరేణి సంస్థ అధికారులు బంగ్లాలకు వెళ్లేందుకు యూటర్న్ తీసుకునే క్రమంలో ప్రధాన రోడ్ వెనుకల వచ్చె వాహనాలు కనిపించే విధంగా పెద్ద మిర్రర్ ఏర్పాటు చేశారు. అలాగే కార్మిక కుటుంబాల క్వార్టర్లు కూడా ఇదే ప్రధాన రహదారిలో ఉన్నాయి. అందులో మూడూ యూటర్న్‌లు ఉన్నాయి. అక్కడ కూడ ఈ పెద్ద సైడ్ మిర్రర్స్ ఏర్పాటు చేయాల్సి అవసరం ఏంతైన ఉందని కార్మికులు కోరుతున్నారు.

అలరించిన వెల్ బేబీ షో

రామగిరి, డిసెంబర్ 20: స్థానిక డిస్పెన్సరీలో ఉద్యోగుల కుటుంబాల చిన్నారులకు నిర్వహించిన వెల్ బేబీ షో అలరించింది. ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు, ఏపీఏ జీఎం కే.వెంకటేశ్వర్లు హాజరై ప్రారంభించారు. విజేతలకు ఈ నెల 23న జరిగే వేడుకల్లో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకర్ రావు, విజయలక్ష్మీ వెంకటేశ్వర్లు, కార్మిక నాయకులు రాంచంద్రారెడ్డి, కోట రవీందర్, అధికారుల సంఘం కార్యదర్శి శ్రీనివాస రావు, ఎస్ఓటు జీఎంలు రఘుపతి, సత్యనారాయణ, పీఓ సుదర్శనం, డాక్టర్లు కళ్యాణ్ చక్రవర్తి, ఆది నారాయణ, పద్మ, నజ్మా, డీసీఎం శ్రీహరి పాల్గొన్నారు.

ఆర్జీ-2లో ఉత్తమ గృహాల ఎంపిక

యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 20: సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ-2 ఏరియాలో శుక్రవారం ఉత్తమ పర్యావరణ హిత గృహాల పోటీలను నిర్వహించారు. ఉద్యోగులు నివసించే గృహాలను, వారు పెంచుకునే మొక్కలను, ఇంటి పరిసరాలు, వాతావరణం, అలంకరించుకున్న విధానం ఎంపిక కమిటీ పరిశీలించింది. గృహ శోభ పోటీలలో 9 మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకోగా వారిలో ఎంపికైన గృహస్తులకు 23న జరిగే వేడుకల్లో జీఎం చేతుల మీదుగా బహుమతులు అందజేస్తారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రవీందర్, అనిల్ కుమార్, ప్రతాపగిరి రాజు, నవీన్ కుమార్ ఉన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల నిరసన

యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 20: కాంట్రాక్ట్ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు కట్టుబడి ఈ అసెంబ్లీ సమావేశాల్లో కోల్‌బెల్టు ఎమ్మెల్యేలు తీర్మానం చేయాలని డిమాండ్‌తో చేపట్టిన మూడు రోజుల డిమాండ్స్‌డేలో భాగంగా శుక్రవారం ఆర్జీ-2 సీఈఆర్ క్లబ్ ఏరియాలో నిరసన చేపట్టారు. కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఖాళీగా ఉన్న క్వార్టర్లను కేటాయించాలని కోరారు. సింగరేణి వ్యాప్తంగా పని చేస్తున్న 30వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దుర్గం లక్ష్మి, కుందారపు శారద, లింగయ్య, లక్ష్మీ, అనసూర్య, రాములు, శ్రీనివాస్, లత, సంజీవ్, స్వరూప, రాజమణి, భాగ్యలక్ష్మీ, పవన్, అంజలి ఉన్నారు.

కుక్కల దాడిలో 12 గొర్రెపిల్లల మృతి

ధర్మారం, డిసెంబర్ 20: నర్సింగాపూర్‌లో గురువారం రాత్రి కుక్కల దాడిలో గొర్రె పిల్లలు మరణించాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. బద్దం సుధాకర్ రెడ్డి గొర్రెల పెంపకం చేస్తున్నాడు. ఈ క్రమంలో గొర్రెల మంద ఉదయం మేత కోసం వెళ్లగా వాటి 12 గొర్రె పిల్లలను ఒక గూడులో కప్పి ఉంచాడు. ఈ క్రమంలో రాత్రి సమయంలో కుక్కలు మూకుమ్మడిగా గొర్రె పిల్లలపై దాడి చేసి చంపేసినట్లు బాధితుడు తెలిపారు. సుమారు రూ. 20వేల వరకు నష్టం వాటిల్లినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వీటీసీ-2లో యోగా శిక్షణ

యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 20: సింగరేణి ఆర్జీ-2 వీటీసీ-2లో శిక్షణార్థులకు వీటీసీ మేనేజర్ మురళీకృష్ణ ప్రత్యేకంగా యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ధ్యానం, యోగాసనాల ద్వారా మానసిక, శారీరక ప్రశాంతత కలుగుతుందని సూచించారు. యోగా గురువు బాలయ్య ద్వారా ఆసనాలు ప్రదర్శించారు. ఇన్‌స్పెక్టర్లు మహేశ్,కిశోర్, సతీశ్, తిరుపతి పాల్గొన్నారు.